# మాదిరి ప్రశ్నపత్రం - 3
# పదవ తరగతి - తెలుగు

**సమయం: 3 గం॥ 15 ని॥లు**

**సూచనలు:-** I) సమాధానాలు రాయడం ప్రారంభించడానికి ముందు ప్రశ్నపత్రాన్ని క్షుణ్ణముగా 15 ని॥లు చదివి అవగాహన చేసుకోండి.

II) పార్ట్ - ఏ లో ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానాలు విడిగా జవాబు పత్రంలో రాయండి.

III) పార్ట్- బి లో ఇచ్చిన అన్ని పత్రల జవాబులు ప్రశ్నపత్రములోనే రాసి పార్ట్-ఏ జవాబు పత్రముతో జత చేయవలెను.

**సమయం:- 2 గం॥ 45 ని॥లు పార్ట్-ఏ మార్కులు: 60 .**

## I అవగాహన - ప్రతిస్పందన

**అ) ఈ క్రింది పేరాను చదవండి ప్రశ్నలకు జవాబులు రాయండి. 5×1=5**

రామలక్షణ సహితుడయి విశ్వమిత్రుడు “సిద్ధాశ్రమం” చేరుకున్నాడు. అదే అతని యజ్ఞభూమి. రామలక్ష్మణులు వినయంగా చేతులు జోడించి గురువు గారిని యజ్ఞదీక్షను స్వీకరించమని ప్రార్థించారు, మన్నించాడు. మహర్షి యజ్ఞదీక్షితుడయ్యాడు. మరునాడే యజ్ఞం ప్రారంభమైంది. ఆరు రోజుల పాటు సాగే ఈ యజ్ఞ విషయంలో అత్యంత జాగురూకలై ఉండమని రామలక్ష్మణులకు సూచించారు మునులు. ఐదు రోజులైంది కంటిమీద కునుకు లేకుండా యజ్ఞాన్ని కాపాడుతున్నారు రామలక్ష్మణులు. చివరిరోజు ఉన్నట్టుండి ఒక్కసారిగా యజ్ఞకుండం నుండి జ్వాలలు ఎగసిపడ్డాయి. ఇది రాక్షసుల రాకకు సూచన.

**ప్రశ్నలు**

1) రామలక్ష్మణులు ఎక్కడికి చేరుకున్నారు?

2) యజ్ఞదీక్ష ఎవరు స్వీకరించారు?

3) యజ్ఞ సంరక్షణ ఎలా సంరక్షిస్తారు?

4) రాక్షసుల రాకకు సూచన ఏమిటి?

5)పై పేరాకు “శీర్షిక” ను పెట్టండి?

**ఆ) క్రింది పేరాను చదివి 5 ప్రశ్నలు తయారు చేయండి? 5×1=5**

"ప్రార్థించే పెదవులకన్నా సాయం చేసే చేతులుమిన్న" అన్న మాటను అక్షరాల నిజం చేసినది మదర్ థెరిసా. అల్బేనియా దేశానికి చెందిన థెరిసా అసలు పేరు అగ్నస్ గోన్హా బోజాక్షువా. 1910 ఆగస్ట్ 26న జన్మించిన అగ్నస్ బాల్యం నుండి సేవా పరాయణత్వం కల్గిన కరుణామయిగా విశ్వఖ్యాతిని ఆర్జించింది. భారతదేశ పౌరసత్వం పొంది కలకత్తాలో మిషనరీ ఆఫ్ చారిటీస్ సంస్థను స్థాపించి జీవితాంతం సేవలందించింది. అంతర్జాతీయ కీర్తి పొందిన మదర్ థెరిసా మానవసేవలకు గాను 1979లో నోబెల్ శాంతి బహుమతి, 1980లో భారతరత్న పురస్కారాలు లభించాయి. ఆత్మీయ అరుణతాగా ప్రకాశిస్తూనే సేవకే తన జీవితాన్ని అంకితం చేసింది

<u>ప్రశ్నలు</u>

6.

7.

8.

9.

10.

**ఇ) క్రింది పద్యాలలో ఏదైన ఒక పద్యానికి సమాధానం వ్రాయండి. 1×10=10**

కింది పద్యాన్ని పాదభంగం లేకుండ పూరించి భావం రాయండి.

11. తెలగాణమ్మున ---------------------------------దివిన్

ఊరురాం ------------------------------ శ్రీ కాళహస్తీశ్వరా

**కింది పద్యానికి ప్రతి పదార్థం రాయండి.**

కారే రాజులు? రాజ్యముల్ గలుగవే? గర్వోన్నతిం బొందరే?
వారేరి సిరి మూటగట్టుకోని పోవంజాలిరే? భూమిపై
బేరైనం గలదే? శిబి ప్రముఖులుం బ్రీతిన్ యశ:కాములై
యీరే కోర్కులు? వారలన్ మఱచిరే యీక్కాలమున్ భార్గవా!

## II వ్యక్తీకరణ - సృజనాత్మకత

**అ) క్రింది ప్రశ్నలలో ఏవైన 3 ప్రశ్నలకు 5 వాక్యాలలో సమాధానాలు రాయండి? 3×4=12**

12) పోతన రచన శైలిని రాయండి?

13) తెలంగాణ వీరుల గొప్పతనాన్ని తెల్పండి?

14) పుడమిలో నరరూప రాక్షసుడెవరు?

15) నా కవితను ప్రత్యేక వ్యక్తులు పసందు చేస్తున్నారు. నేను మాట్లాడుతున్నది? సామాన్య ప్రజలతోనే అని రచయిత చెప్పడంలోని ఉద్దేశ్యం ఏమిటి?

16) భాగ్యరెడ్డి వర్మ ఆది హిందువుల కోసం చేసిన కృషి తెల్పండి?

17) ఏకలవ్య శిష్యుడని ఎవర్ని అంటారు?

**ఆ) క్రింది వాటిలో ఏవైన మూడు ప్రశ్నలకు పది వాక్యాలలో జవాబులు రాయండి. 3×7×21**

18) "దాన శీలము" పాఠం సారంశను రాయండి?

19) జంకని అడుగులు కదిలితే అది దారవుతుందని అనడంలో కవి ఉద్దేశ్యం ఏమిటి?

20) "గోలకొండ కోట" సంబందించిన విశేషాలను రాయుము?

21) నెల్లేరు కేశవ స్వామి ఒక సామాజిక శాస్త్రవేత్త, చైతన్యశీలి సమర్థిస్తూ రాయండి?

22) "రామాయణం" అనుసరణీయమై గ్రంథం నిరూపించండి?

23) సీతాదేవి గుణగణాలను వివరించండి?

**ఇ) కింది ప్రశ్నలలో ఒక దానికి జవాబు రాయండి. 1×7=7**

24) మూడ నమ్మకాల నిర్మూలను తెలియజేస్తూ ఐదు నినాదాలు రాయండి?

25) "బలి చక్రవర్తి"ని అభినందిస్తూ "అభినందన" వ్యాసం రాయండి?

26) మీ పాఠశాలలో జరిగిన "కరోన రాకుండ" తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెల్పిన విధానంను తెలియజేస్తూ మిత్రుడి/మిత్రురాలుకు "లేఖ" రాయండి?

## పార్ట్-బి

**సమయం:- 30 ని॥**

**సూచనలు:-** 1) విద్యార్థులు సమాధానాలను ప్రశ్నపత్రంలో కేటాయించిన స్థలంలో రాయాలి?

2) పూర్తి చేసి పార్ట్-బి ప్రశ్నపత్రం పార్ట్- ఏ జవాబు పత్రంలో జత చేయాలి.

I **పదజాలం**

**అ) కింది పదాలను ఉపయోగించి సొంత వాక్యాలు రాయండి** **2×1=2**

1) నిప్పుకలు సెరుగంగ:

2) ఎడమ పాదం:

**ఆ) కింది వాటికి సరైన సమాధానం గుర్తు ఎ,బి,సి,డి, లను బ్రాకెట్‌లలో రాయండి. 8×1=8**

3) ఇంట్లో సందడిగా ఉంది. సందడి పదానికి అర్థం ( )

ఎ) గోల బి) మాటలు సి) గుంపు డి) మౌనం

4) అంగన అనే పదానికి అర్థం ( )

ఎ) బిడ్డ బి) స్త్రీ సి) పుడమి డి) ఆకాశం

5) రుద్రమదేవి ఖడ్గంతో శత్రువుల సంహరించింది. ఖడ్గం పర్యాయ పదాలు ( )

ఎ) కత్తి, కృపాణం బి) కత్తి, కట్టె సి) ఖడ్గం, బాణం డి) విల్లు, బల్లెం

6) నేను వేసవి సెలవులకు సంబురంగా ఊరెళ్ళాను. సంబురం పర్యాయ పదం ( )

ఎ) తొందరగా, వేగంగా బి) సంతోషం, ఆనందం సి) భాద, విసుగు బి) ఆనందం, కలుక

7) వరిమడి, భార్య, శరీరం నానార్థాం పదంను గుర్తించండి ( )

ఎ) భూమి బి) క్షేత్రము సి) పొలము డి) యాత్ర

8) "హరి" పదానికి నానార్థాలు ( )

ఎ) విష్ణువు, కోతి బి) శివుడు, దొంగ సి) హరి శివుడు, ఇంద్రుడు డి) బ్రహ్మ, ఈశ్వరుడు

9) మా అమ్మమ్మ రోజు కత చెపుతుంది. ఆ కథలంటే ఇష్టం (ప్రకృతి, వికృతి)? ( )

ఎ) రోజు, అమ్మమ్మ బి) కత, ఇష్టం సి) కత, కథ డి) కత, కథనాలు

10) "భానువు" పదానికి వ్యుత్పత్తి ( )

ఎ) భానువులతో నిండినది బి) భావులు కలదు

సి) భానువులు ఉంటుంది డి) ప్రకాశించువాడు సూర్యుడు

## II) వ్యాకరణం

**ఇ) కిందివాటికి సరైన సమాధానం గుర్తు ఎ,బి,సి,డి, ను బ్రాకెట్లలో రాయండి. 10×1=10**

11) "ప్రాణాలు గోల్పోవు" ఏ సంధి ( )

ఎ) గుణ సంధి బి) సరళాదేశ సంధి సి) గసడదవాదేశ సంధి డి) ఉత్వ సంధి

12) "మునీశ్వర" విడదీయ వచ్చే రూపం ( )

ఎ) ముని+ఇశ్వర బి) ముని+ఈశ్వర సి) మునీ+శ్వర డి) ము+నీశ్వర

13) "తెలంగాణ రాష్ట్రం" ఏ సమాసం? ( )

ఎ) ద్విగు బి) ద్వంద్వ సి) బహుర్వ్రీహి డి) సంభాదనాపూర్వపద కర్మధారము

14) మానమే ధనముగా గలవారు. సమాస పదం ( )

ఎ) మానధనులు బి) మానముధనము సి) ధనముమనం డి) ధనము కలవారు

15) నాలుగు రోడ్ల కూడలిలో ఉన్నది. అ వాక్యంలో సమానపదం ( )

ఎ) కర్మధారము బి) ద్విగు సి) ద్వందం డి) నఞ్ తత్పురుష

16) ఏదైన విషయాన్ని ఉన్నది ఉన్నట్లుగా వర్ణించి చెప్తే ( )

ఎ) ఉత్ప్రేక్ష బి) రూపకాలంకారం సి) స్వభావోక్తి డి) శ్లేషాలంకారం

17) చేకానుప్రాసకు ఉదహరణ కానిది ( )

ఎ) నీకు వంద వందనాలు బి) తమ్ముడికి చెప్పు చెప్పు తెగిపోకుండా నడువమని

సి) ఆమె అందం అపురూపం డి) అరటి తొక్క తొక్కరాదు

18) మత్తేభ పద్యంలోని గణాలు ( )

ఎ) మసజసతతగ బి) నజభజజజర సి) భరనభభరవ డి) సభరనమయవ

19) సీస పద్యంలోని పాదంలో ఎన్ని గణాలు ఉంటాయి ( )

ఎ) ఎనిమిది గణాలు బి) ఆరు గణాలు సి) 10 గణాలు డి) 5 గణాలు

20) ఇంట్లో ఉండే విధానం వేరు, పాఠశాలలో ఉండే విధానం వేరు, సంయుక్త వాక్యం ( )

ఎ) ఇంట్లో ఉండే విధానం, పాఠశాలలో ఉండే విధానం వేరు వేరు

బి) ఇంట్లో విధానం పాఠశాలలో వేరువేరు

సి) ఇంట్లో విధానం మరియు పాఠశాలలో వేరు

డి) ఇంట్లో వేరుగా ఉంటాయని పాఠశాలలో ఉండదు